# కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎల్లయ్య: హరీశ్ రావు

- తెల్లాపూర్‌లో ఎల్లయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి
- వర్ధంతి నాటికి 12 అడుగుల భారీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం
- పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి

5




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శనివారం
06-06-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 153

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 6


# మారీచికి వలయంగా సీఎంసీ అధికారులు !

## వివాదాస్పద విల్లా ప్రాజెక్టుకు రక్షణగా నిలుస్తుందెవరు..?

- ఆధారాలతో ఫిర్యాదిచ్చినా పట్టించుకోకపోవడం వెనక మర్మమేంటి..?
- డీసీ జ్యోతిరెడ్డి మౌనం వెనక దాగిన నిజం ఏంటి..?
- అసిస్టెంట్ సిటీ ప్లానర్ పవన్ స్పందించరా..?
- స్థానికులు ఉద్యమిస్తే తప్ప చలనం రాదా..?



డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి



అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) పవన్

పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలో నిర్మితమవుతున్న మారీచి విల్లా ప్రాజెక్ట్ వ్యవహారం రోజురోజుకూ కొత్త ప్రశ్నలకు దారితీస్తోంది. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అనుమతులపై గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు, ఆరోపణలు వరుసగా వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మౌనం పాటిస్తుండటంతో ప్రాజెక్టుకు ఎవరి అండదండలు ఉన్నాయనే చర్చ స్థానికంగా జోరందుకుంది. ప్రాజెక్ట్ నిర్వాహకులు గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయని చెబుతుండగా, గతంలో ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిన వివరాల్లో అలాంటి అనుమతులు లేవని పేర్కొన్నట్లు ప్రచారం జరిగింది. దీంతో అసలు వాస్తవం ఏమిటి..? ప్రాజెక్ట్‌కు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా..? లేదా..? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టత రాకపోవడం గమనార్హం.

- రామచంద్రపురం (పటాన్‌చెరు), జూన్ 5 (సిరిన్యూస్)

4




# కోవర్టులకు నో ఎంట్రీ

- గత ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచిన వారికి సభ్యత్వం వద్దు
- ముక్తకంఠంతో డిమాండ్ చేసిన కేడర్
- కేడర్ మనోభావాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తాం
- కేసీఆర్ నాయకత్వంతోనే తెలంగాణ పునర్నిర్మాణం
- కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం: క్రాంతి కిరణ్

5






# 'థెరానియమ్' నోట్ల కట్టలకు లోకల్ లీడర్ల కక్కుర్తి!

## మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న స్థానిక నాయకులు

- 90మంది మహిళలను రోడ్డున పడేసినా నోరుమెదపరా?
- కంపెనీ అక్రమాలపై ప్రశ్నించకుండా బోరపట్ల లీడర్ల కన్నుమూత
- నాయకుల స్థాయిని బట్టి కంపెనీలో కాంట్రాక్టులతో మేనేజ్
- ఓట్ల కోసం నమ్మించి.. పదవులు రాగానే కంపెనీతో కుమ్మక్కు
- గ్రామ సమాచారాన్ని చేరవేస్తూ యాజమాన్యం మన్ననలు పొందుతున్న వైనం
- నాయకుల స్వార్థానికి సామాన్య ప్రజలు బలి

3

## ప్లాస్టిక్ రహిత తెల్లాపూర్‌కు శ్రీకారం చుట్టిన తేనా

- "తల్లి పేరిట ఒక మొక్క" మోదీ పిలుపుతో పచ్చదనం వైపు అడుగులు: ఎంపీ రఘునందన్ రావు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వినూత్న అవగాహన ర్యాలీ
- ప్రతి దుకాణాన్ని సందర్శించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని విజ్ఞప్తి

6






# రామాయంపేట మున్సిపాలిటీలో అవినీతి తిమింగలాలు

- పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి
- ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తి లేదు
- సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ కౌన్సిలర్ల డిమాండ్
- అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరిక★
- మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్. కాంగ్రెస్ పార్టీ
- కౌన్సిలర్లు గజవాడ నాగరాజు గుప్తా. దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి. కో ఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి



రామాయంపేట, జూన్ 5 (సిరి న్యూస్) రామాయంపేట మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అవినీతి పరుల అంతం చూసేవరకు తాము వదిలిపెట్టే ప్రసక్తి లేదని రామాయంపేట మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు గజవాడ నాగరాజు గుప్తా, పోచమ్మల నవనీత గణేష్, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి కో ఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వివిధ కొనుగోళ్లు, నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో ప్రజల సొమ్ము ఏ విధంగా దుర్వినియోగం అయిందో వివరిస్తూ నాయకులు పలు ఆరోపణలు చేశారు.

### ★కొనుగోళ్లలో అక్రమాలు:★

పట్టణ పరిశుభ్రత, నిర్వహణకు సంబంధించిన చెత్తబుట్టలు, ట్రీ గార్డులు, బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్ల కొనుగోళ్లలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కొనుగోళ్లలోనే దాదాపు *రూ. 1.60 కోట్ల* మేర అక్రమాలు జరిగాయని ఆరోపించారు.



### ఎన్నికల ఖర్చుల పేరిట దోపిడీ:

కేవలం కొనుగోళ్లే కాకుండా, ఎన్నికల ఖర్చుల పేరిట మరో రూ. 15 లక్షలమేర అవినీతి జరిగిందని, ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు వెల్లడించారు.

### అభివృద్ధి పనులకు ఆటంకాలు..

పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రధాన రహదారి విస్తరణ పనులకు కొందరు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని గజవాడ నాగరాజు గుప్తా తదితరులు తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపడుతున్న ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని, అభివృద్ధి విషయంలో తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు.

# వజ్జ రాజేశ్వర్‌కు తెలుగు మహాసభలకు ఆహ్వానం



**తూప్రాన్, జూన్ 5(సిరిన్యూస్) :** తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత పటిష్ట వంతంగా తయారు చేసేందుకు చైతన్య సారస్వత పరిషత్, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగే తెలుగు మహాసభలో తూప్రాన్ పట్టణానికి చెందిన గీతా స్కూల్ ఉపాధ్యాయుడు వజ్జ రాజేశ్వర్‌కు ఆహ్వానం అందింది. ఈనెల 6, 7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరంలో జరిగే 7వ ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం విభాగంలో పాల్గొనడానికి ఆహ్వానం అందింది. కావ్యాభిలాషిగా రాజేశ్వర్ ఎన్నో సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అవధానాలు, కవి సమ్మేళనాలు, సాహిత్య గోష్టులు మొదలగు సాహిత్య ప్రక్రియల్లో పాలు పంచుకున్నారు. బాల గీత రచయిత గరిషకుర్తి రాజేంద్ర రచించిన "కవితా లత " పుస్తకాన్ని సమీక్షించారు. తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లా తరపున పలు కవిసమ్మేళనాల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# కోర్టు భవనంగా ఎంపీడీవో కార్యాలయం

## మొక్కలు నాటిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ




**తూప్రాన్, జూన్ 5 (సిరిన్యూస్)** తూప్రాన్ పట్టణంలో మంజూరైన కోర్టు భవనం ఎట్టకేలకు నిర్ధారణ జరిగింది. కోర్టు భవనం మంజూరై ఎంపీడీవో కార్యాలయ భవనం ఏర్పాటు చేసినప్పటికీ కోర్టు ఏర్పాటులో జాప్యం జరిగింది. ఈ విషయాన్ని సిరి దినపత్రిక న్యాయంస్థానం దక్కేనా ? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి జిల్లా న్యాయమూర్తి స్పందించారు. ఈ మేరకు ఎంపీడీవో భవనంలో కోర్టు ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నూతన కోర్టు భవనంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఎంపీడీవో భవనాన్ని మరమ్మతు పనులను పరిశీలించి భవన పత్రాలను జిల్లా కోర్టు న్యాయమూర్తికి అప్పగించారు. తూప్రాన్ లో కోర్టు మంజూరు తో ఎక్కడి చుట్టూ ప్రక్కల వారికి మెదక్ వెళ్లే అవసరం తప్పింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి సంతోష్ కుమార్, ఆర్డీవో జయ చంద్రారెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ వేణు, సీఐ వెంకట్ రాజా గౌడ్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సతీష్, ఎస్సై గంగరాజు, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


న్యాయస్థానం దక్కేనా!?

- తూప్రాన్‌లో భవనం సిద్ధంగా ఉన్నా కోర్టు ఏర్పాటు జాప్యం

తూప్రాన్, మార్చి 10 (సిరిన్యూస్): అంగట్లో అన్నీ ఉన్నా...






# ‘థెరానియమ్’ నోట్ల కట్టలకు లోకల్ లీడర్ల కక్కుర్తి!

## మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న స్థానిక నాయకులు

- 90మంది మహిళలను రోడ్డున పడేసినా నోరుమెదపరా?
- కంపెనీ అక్రమాలపై ప్రశ్నించకుండా బోరపట్ల లీడర్ల కన్నుమూత
- ప్రజల పక్షాన నిలబడకుండా పోరాటాలను గాలికి వదిలేసిన వైనం
- నాయకుల స్థాయిని బట్టి కంపెనీలో కాంట్రాక్టులతో మేనేజ్
- ఓట్ల కోసం నమ్మించి.. పదవులు రాగానే కంపెనీతో కుమ్మక్కు
- గ్రామ సమాచారాన్ని చేరవేస్తూ యాజమాన్యం మన్ననలు పొందుతున్న వైనం
- నాయకుల స్వార్థానికి సామాన్య ప్రజలు బలి

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) : బోరపట్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో ‘థెరానియమ్ బయోలాజిక్స్’ ప్లాంట్ సాగిస్తున్న అక్రమాలు, అరాచకాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నా.. స్థానిక రాజకీయ నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్లాంట్ ప్రారంభమైన మరునాడే బోరపట్ల గ్రామానికి చెందిన ఏకంగా 90 మంది పేద మహిళా కార్మికులను ఉద్యోగాల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించినా, ఇటు అధికార పక్షం కానీ, అటు ప్రతిపక్షాలు కానీ కనీసం స్పందించిన పాపాన పోలేదు. ‘థెరానియమ్’ యాజమాన్యం విసురుతున్న నోట్ల కట్టలకు ఇక్కడి లీడర్లు పూర్తిగా దాసోహమయ్యారని, అందుకే బోరపట్ల నాయకులందరూ కళ్లు మూసుకుని సామాన్య ప్రజల పొట్టగొడుతున్నారని గ్రామస్థులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.


### ఎందుకు నోరు మెదపడం లేదు?

రైతులకు జీవనాధారమైన సాగునీటి పైప్‌లైన్లను ధ్వంసం చేయడం, కనీస భద్రతా ప్రమాణాలు లేకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటం, ఉద్యోగాల పేరుతో మహిళలతో పనిచేయించుకొని తర్వాత వారిని ఉద్యోగాల్లోంచి తొలగించడం వంటి లెక్కలేనన్ని అక్రమాలు థెరానియమ్ కంపెనీలో జరుగుతున్నా నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల పక్షాన నిలబడి ఎందుకు నిలదీయడం లేదని, బాధితుల కోసం ఎందుకు పోరాటం చేయడం లేదని బోరపట్ల ప్రజానీకం భగ్గుమంటోంది. నాయకులందరూ కంపెనీ ఇచ్చే మామూళ్ల మత్తులో మునిగితేలుతూ, సామాన్య జనాన్ని గాలికి వదిలేశారని ధ్వజమెత్తుతున్నారు.

### దళారీలుగా మారిన లీడర్లు..

స్థానిక నాయకులు ఇంతలా దిగజారిపోవడానికి కారణం.. థెరానియమ్ యాజమాన్యం అనుసరిస్తున్న ‘మేనేజ్’ పాలిటిక్స్ అని తెలుస్తోంది. గ్రామంలోని ముఖ్య నాయకులందరికీ వారి వారి రాజకీయ స్థాయిని బట్టి కంపెనీలో ఏదో ఒక కాంట్రాక్టును కట్టబెట్టి నోళ్లు మూయించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న లీడర్లకు చిన్న కాంట్రాక్టులు, పెద్ద లీడర్లకు పెద్ద కాంట్రాక్టులు ఫిక్స్ చేసి కంపెనీ తన అక్రమ సామ్రాజ్యాన్ని కాపాడుకుంటోంది. పదవులు వచ్చేంత వరకు మేము మీ వెంటే ఉంటాం.. మీ కోసమే పోరాడతాం అని ప్రజలను నమ్మించి, తీరా పదవి దక్కాక, పెద్ద లీడర్లుగా గుర్తింపు రాగానే కంపెనీతో కుమ్మక్కై పేదల రక్తాన్ని తాగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాల స్వార్థం కోసం ప్రజలు బలిపశువులను ఈ స్వార్థ నాయకులు కోట్లు సంపాదించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతటితో ఆగకుండా, గ్రామంలో కంపెనీకి వ్యతిరేకంగా రైతులు, ప్రజలు ఎలాంటి కార్యాచరణ ప్లాన్ చేసినా.. ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు కంపెనీ యాజమాన్యానికి చేరవేస్తూ వారి వద్ద మార్కులు కొట్టేస్తున్నారు. సొంత ఊరి ప్రజలను కంపెనీ ముందు బలి పశువులను చేస్తూ, దొంగ చాటుగా యాజమాన్యం మన్ననలు పొందుతున్నారు. తమను నమ్మిన మిగతా ప్రజలను గాలికి వదిలేసి, కార్పొరేట్ శక్తుల కాళ్లు మొక్కుతున్న ఈ నాయకుల తీరుపై బోరపట్ల సమాజం అసహ్యం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికైనా ప్రజలు తిరగబడి ఈ దొంగ నాయకులకు, అవినీతి కంపెనీకి బుద్ధి చెప్పాలని గ్రామస్థులు పిలుపునిస్తున్నారు.








# మారీచికి వలయంగా సీఎంసీ అధికారులు !




## వివాదాస్పద విల్లా ప్రాజెక్టుకు రక్షణగా నిలుస్తుందెవరు..?

- ఆధారాలతో ఫిర్యాదిచ్చినా పట్టించుకోకపోవడం వెనక మర్మమేంటి..?
- డీసీ జ్యోతిరెడ్డి మౌనం వెనక దాగిన నిజం ఏంటి..?
- అసిస్టెంట్ సిటీ ప్లానర్ పవన్ స్పందించరా..?
- స్థానికులు ఉద్యమిస్తే తప్ప చలనం రాదా..?


రామచంద్రపురం (పటాన్‌చెరు), జూన్ 5 (సిరి న్యూస్): పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలో నిర్మితమవుతున్న మారీచి విల్లా ప్రాజెక్ట్ వ్యవహారం రోజురోజుకూ కొత్త ప్రశ్నలకు దారితీస్తోంది. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అనుమతులపై గత కొంత కాలంగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు, ఆరోపణలు వరుసగా వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మౌనం పాటిస్తుండటంతో ప్రాజెక్టుకు ఎవరి అండదండలు ఉన్నాయనే చర్చ స్థానికంగా జోరందుకుంది. ప్రాజెక్ట్ నిర్వాహకులు గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయని చెబుతుండగా, గతంలో ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిన వివరాల్లో అలాంటి అనుమతులు లేవని పేర్కొన్నట్లు ప్రచారం జరిగింది. దీంతో అసలు వాస్తవం ఏమిటి..? ప్రాజెక్ట్‌కు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా..? లేదా..? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టత రాకపోవడం గమనార్హం.


### మౌనవ్రతంలో డీసీ.. ఏసీపీ అధికారులు...

అనుమతులపై భిన్న వాదనలు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు యథావిధిగా సాగుతుండటంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఒకవేళ అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే వాటిని బహిరంగపరచాలని, లేకపోతే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి వైఖరిపై కూడా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పలు ఫిర్యాదులు అందినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో ప్రజల్లో సందేహాలు మరింత పెరుగుతున్నాయి. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో డీసీ స్థాయిలో స్పందన లేకపోవడం వెనుక కారణమేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో పటాన్‌చెరు సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం పాత్రపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) పవన్ ఈ వ్యవహారంపై స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాజెక్ట్‌పై ఎప్పుడైనా తనిఖీలు నిర్వహించారా..? ఫిర్యాదులపై విచారణ చేపట్టారా..? సంబంధిత రికార్డులను పరిశీలించారా..? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. సాధారణ ప్రజల నిర్మాణాల విషయంలో కఠినంగా వ్యవహరించే అధికారులు, ఈ ప్రాజెక్ట్ విషయంలో మాత్రం ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను బహిర్గతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### ప్రజా ఉద్యమాల వైపు అడుగులు...

అధికారుల నుంచి స్పందన రాకపోతే ప్రజా సంఘాలు, స్థానికులు కలిసి ఆందోళన బాట పట్టే అవకాశముందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ప్రజా సమస్యలపై స్పందన లేకుండా కాలయాపన చేస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరదించాలని కోరుతున్నారు. అయితే ఈ వ్యవహారంపై డీసీ జ్యోతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ పవన్, సంబంధిత శాఖలు, మారీచి విల్లా ప్రాజెక్ట్ ప్రతినిధుల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.












# కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎల్లయ్య: హరీశ్ రావు

- **తెల్లాపూర్‌లో ఎల్లయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి**
- **వర్ధంతి నాటికి 12 అడుగుల భారీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం**
- **పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి**

రామచంద్రపురం, జూన్ 5 (సిరి న్యూస్): కార్మిక ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన స్వర్గీయ ఎల్లయ్య సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకా రుడు స్వర్గీయ ఎల్లయ్య 85వ జయంతి సంద ర్భంగా తెల్లాపూర్‌లోని ఎల్లయ్య ఎన్‌క్లేవ్‌లో నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి తో కలసి ఆవిష్కరించిన హరీశ్ రావు, కార్మికుల గుండెల్లో ఎల్లయ్య పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్ రావు మాట్లాడుతూ, ఎల్లయ్య జీవితమంతా కార్మికుల హక్కుల సాధనకే అంకితమైందన్నారు. సాధారణ కార్మి కుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, బీహెచ్‌ఈఎల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎదిగి వేలాది మంది కార్మికుల మన్ననలు పొందారని గుర్తు చేశారు. బీహెచ్‌ఈఎల్ పరిసర ప్రాంతాల్లో ఎల్లయ్య సేవలు అందని కుటుంబం లేదని, కార్మిక సంక్షేమం కో సం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అ న్నారు. కార్మికుల గృహ కలను సాకారం చేస్తూ ఎంఐజీ-2 కాలనీ సాధనలో కీలక పాత్ర పోషించిన అపర భగీర థుడు ఎల్లయ్య అని కొనియాడారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలనే లక్ష్యంతో యాజమా న్యాల ఎదుట ధైర్యంగా నిలబడి పోరాడిన నాయకుడు ఎల్లయ్య అని హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా ఉద్యమించిన గొప్ప ప్రజానాయకుడిగా ఆయనను అభివర్ణించారు. 1969 తెలంగాణ ఉద్యమం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎల్లయ్య పోరాట స్ఫూర్తి చెక్కుచెదరలేదని చెప్పారు. ఉద్యమ సమయంలో తీవ్ర గాయాలపాలైనా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి వరకు కృషి చేశారని గుర్తు చేశారు. చంద్రశేఖర్ రావు (కెసిఆర్) పిలుపుతో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు తెలంగాణ వాణిని వినిపించడంలో కీలక పాత్ర పోషిం చారని తెలిపారు. తెల్లాపూర్‌లోని ఏ బ్లాక్ ఏర్పాటు లోనూ ఎల్లయ్య చేసిన కృషి మరువలేనిదని హరీశ్ రావు అన్నారు. కాలనీ ఫైనల్ లేఅవుట్ సమస్య పరిష్కారంలో ఎల్లయ్యతో పాటు స్థానిక నాయకులు చేసిన ప్రయత్నాల ఫలితంగానే నేడు వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతు న్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం ఎల్లయ్య వ్యక్తిత్వానికి, సేవలకు సరితూగే స్థాయిలో లేదని అభిప్రాయపడిన హరీశ్ రావు, ఆయనకు తగిన గౌరవంగా 12 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే ఎల్లయ్య వర్ధంతి నాటికి తగిన ప్రదేశంలో ఆ విగ్రహాన్ని ఆవిష్కరించే బాధ్యతను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భౌతికంగా ఎల్లయ్య మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, కార్మికుల కోసం చేసిన పోరాటాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.



# కోవర్టులకు నో ఎంట్రీ



- **గత ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచిన వారికి సభ్యత్వం వద్దు**
- **ముక్తకంఠంతో డిమాండ్ చేసిన కేడర్**
- **కేడర్ మనోభావాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం**
- **కేసీఆర్ నాయకత్వంతోనే తెలంగాణ పునర్నిర్మాణం**
- **కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం: క్రాంతి కిరణ్**
- **వటపల్లిలో ఘనంగా ఆందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం**

**వటపల్లి, సిరి న్యూస్:** ఆందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే సభ్యత్వ నమోదు, ఓటరు జాబితా సవరణ కార్యక్రమా లపై శనివారం భారీ సన్నాహక సమావేశం జరిగింది. వటపల్లిలోని గురుకృప ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి, పార్టీ ముఖ్య పరిశీలకులు పట్నం మాణిక్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తర లివచ్చారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు, కొత్త ఓటర్ల చేరిక తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను పరిశీలకుని ముందే కుండబద్దలు కొట్టారు. పార్టీ పట్ల పూర్తి నిబద్ధత, ఉక్కు లాంటి క్రమశిక్షణతో పనిచేసే వారికే ఈసారి సభ్యత్వం ఇవ్వాలి. గత ఎన్నికల్లో పార్టీ లైన్ దాటి, వెన్నుపోటు పొడిచి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి అని కేడర్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. కొందరు అవకాశవాదులు మళ్లీ ప్రాధాన్యత కోసం చూస్తున్నారని, వారికి ఎట్టిపరిస్థితు ల్లోనూ సభ్యత్వం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.

### కేసీఆర్ నాయకత్వమే శరణ్యం: క్రాంతి కిరణ్

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్నా, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలన్నా అది కేవలం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదును పండుగలా నిర్వహించాలని, అర్హులైన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కష్టకా లంలో పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, మాసంపల్లి నారాయణ, పల్లె సంజీవయ్య, లింగాగౌడ్, మండలాల మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, వీరన్న, విట్టల్, సాయికుమార్, విజయకుమార్, బుచ్చన్న, రమేష్, శశికుమార్, శివకుమార్, చాపాల వెంకటేశం, నర్సింహులు, శంకర్, శివాజీ, కౌన్సిలర్లు శివశేకర్, నాగరత్నం గౌడ్, పలువురు మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో ఛైర్మన్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# ప్లాస్టిక్ రహిత తెల్లాపూర్‌కు శ్రీకారం చుట్టిన తేనా

- "తల్లి పేరిట ఒక మొక్క" మోదీ పిలుపుతో పచ్చదనం వైపు అడుగులు: ఎంపీ రఘునందన్ రావు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వినూత్న అవగాహన ర్యాలీ
- ప్రతి దుకాణాన్ని సందర్శించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని విజ్ఞప్తి

**రామచంద్రపురం, జూన్ 5 (సిరి న్యూస్):** తెల్లాపూర్‌ను పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్‌లో 'తేనా' (TeNA) సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పర్యావరణ అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లోని నూతన కాలనీలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వృత్తి




పరమైన బాధ్యతలతో పాటు సమాజ హితం కోసం




సమయాన్ని కేటాయిస్తూ పర్యావరణ పరిరక్షణ కార్యక్ర







మరింత చైతన్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నరేంద్ర మోదీ ఇచ్చిన "తల్లి పేరిట ఒక మొక్క" పిలుపుకు స్పందిస్తూ తేనా సభ్యులు వివిధ కాలనీల్లో విస్తృతంగా మొక్కలు నాటుతున్నారని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి తెల్లాపూర్‌ను 365 రోజులూ ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ఈ లక్ష్య సాధనలో మీడియా ప్రతినిధులు కూడా తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తేనా ప్రతినిధులు, బీజేపీ నాయకులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు, స్థానిక యువత, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు దొరికారు

**తూప్రాన్ జూన్ 5 సిరి న్యూస్** తూప్రాన్ సర్కిల్ పరిధిలోని వెల్దుర్తి మండల పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో తేదీ 30.05.2026 నాడు ఎల్దుర్తి మండల్ సెంట్రల్ బ్యాంక్ వద్ద రాజమ్మ అనే మహిళను ఆటోలో ఎక్కించుకొని ఆరేగుడెం లో దించుతాం అని బస్వాపూర్ గ్రామ శివార్ లోని చెరువు కట్ట ప్రాంతంలో కి వెళ్ళగానే కత్తితో బెదిరించి రాజమ్మ వద్దనున్న బంగారు చెవి కమ్మలు బలవంతంగా గుంజుకొని పారిపోయిన కేసు విషయంలో నేరస్తులు శ్రీకాంత్ శైలని ఇద్దరు కలిసి దొంగిలించిన బంగారాన్ని తాకట్టు పెట్టి వస్తుండగా శుక్రవారం వాహనాల తనిఖీల లో భాగంగా తూప్రాన్ నర్సాపూర్ రోడ్డు బైపాస్ బ్రిడ్జ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉండడంతో అన్ని విధాలుగా పరిశీలించగా పొంతనలు లేని సమాధానాలు చెప్పడంతో వారి వద్దనున్న జువెలరీ స్లిప్పు ఆధారంగా నేరస్తులను ఇద్దరిని పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది వారి వద్ద నుండి స్వాదీన పరుచుకున్న వస్తువులు: నేరస్థుడు మద్దూరు శ్రీకాంత్ వద్ద ఆటో నో: TG 35 T 0627 దొంగిలించిన బంగారు చెవి కమ్మలు కృష్ణ జేవెలరీ షాప్ కొత్తూరు వద్ద నుండి రికవరీ చేయడం జరిగింది ఈ కేసును ఛేదించిన తూప్రాన్ CI వెంకట్రాజ గౌడ్, ఎల్దుర్తి ఎస్సై జ్యోతి వారి సిబ్బంది పి. గోవర్దన్ రావు , కృష్ణ, సురేష్ మహేష్‌లను తూప్రాన్ డి ఎస్ పి నరేందర్ గౌడ్ అభినందించారు కేసును సేదించిన అధికారులకు సిబ్బందికి డిపార్ట్మెంట్ తరపున వచ్చే రివార్డును అందిస్తామని తెలిపారు

**నేరస్తులు : మద్దూరి శ్రీకాంత వృత్తి;**




**ఆటో డ్రైవరు నివాసము; సునీత లక్ష్మారెడ్డి కాలనీ నర్సాపూర్**

ఎండి శైలాని వృత్తి; ఆటో డ్రైవరు, నివాసము; సునీత లక్ష్మారెడ్డి కాలనీ నర్సాపూర్ ప్రజలు శుభకార్యాలకు వేరే గ్రామాలకు వెళ్లినట్లయితే పోలీసుల వారికి సమాచారం ఇవ్వాలి లేదా బంగారు ఆభరణాలు నగదును భద్రపరుచుకోవాలని సిఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు